క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం


పరీక్షలు చేస్తున్న వైద్యులు

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టుల కోసం కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 150 మందికి వివిధ వైద్య పరీక్షలు చేశారు. మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ లోకేష్ జనరల్ ఫిజీషియన్ వైద్య పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆడెపు మహేందర్, ఉపాధ్యక్షుడు బొడ్డు పర్శురాములు, ఆస్పత్రి మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కర్ణాకర్, లక్ష్మీరాజం, శ్రీకాంత్, ప్రెస్‌క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవానికి రండి


ఆదికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న నాయకులు

గంభీరావుపేట: మండలంలోని కొత్తపల్లి శ్రీ వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈనెల 13న స్వామి వారి రథోత్సవం కనుల పండువగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. రథోత్సవానికి రావాలని ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు శనివారం ఆహ్వాన పత్రిక అందించారు. కార్యక్రమంలో నాయకులు మేడ భాస్కర్, కొమిరిశెట్టి తిరుపతి, అజాం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో అగమ్యగోచరం


నియామకపత్రాలు అందజేస్తున్న మనోహర్

తంగళ్లపల్లి: ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్న రాష్ట్రం ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో అగమ్యగోచరంగా మారిందని, మళ్లీ కేసీఆర్‌ను సీఎంను చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ అన్నారు. శనివారం మండలంలోని పద్మనగర్‌లోని శ్రీరామ చిలుక ఫంక్షన్ హాల్‌లో కేటీఆర్ సేన మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ సేన మండల అధ్యక్షుడిగా నందగిరి భాస్కర్ గౌడ్‌ను నియమించి నియామకపత్రం అందించారు. కేటీఆర్ సేన మండల ఉపాధ్యక్షుడిగా మామిడాల విజయ్, రేగుల రాజు, ప్రధాన కార్యదర్శిగా తౌటి శివకృష్ణ, ఇన్‌చార్జిగా మాడిడాల ఉమాశంకర్, ప్రచార కార్యదర్శిగా గడ్డం అజయ్, సోషల్ మీడియా అధ్యక్షుడిగా పిట్ల విన్నూబాబు నియామకమయ్యారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, నేరెళ్ల, సిరిసిల్ల సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్, కోడూరి భాస్కర్, వైస్ చైర్మన్ వెంకటరమణా రెడ్డి, మాజీ ఎంపీపీలు పడిగెల మానస, పూసపెల్లి సరస్వతి, బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు మోర నిర్మలమ్మ, నాయకులు అంకారపు రవీందర్, కందుకూరి రామాగౌడ్, బండి జగన్, జహంగీర్ మహ్మద్, కదారి నవీన్ రెడ్డి, కోడి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

కాలువ జలాలకు పూజలు



కోనరావుపేట: మండలంలోని పల్లిమక్త గ్రామ శివారులో కాలువ జలాలకు పూజలు నిర్వహించారు. మల్కపేట రిజర్వాయర్‌లోని కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేయడంతో కాలువ ద్వారా పల్లిమక్త గ్రామ శివారులోకి జలాలు రావడంతో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

మానవత్వం చాటుకున్న పోలీసులు

ఎల్లారెడ్డిపేట: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇబ్బంది పడుతున్న ఇద్దరు బాలికలను పోలీసులు తమ వాహనంలో సకాలంలో ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. స్థానిక కేసీఆర్ కాలనీలో నివాసముంటున్న అందే అక్షిత, కొత్త ముష్కీని తమ ఇళ్లముందు శనివారం మండల కేంద్రానికి నడుచుకుంటూ వెళ్తుండగా, అదే సమయంలో కామారెడ్డి నుంచి వేములవాడకు వెళ్తున్న ప్యాసింజర్ ఆటో వెనుక నుంచి ఇద్దరిని ఢీ కొట్టింది. దీంతో ఇద్దరికి గాయాలుకాగా సమయంలో అటుగా వాహనంలో వెళ్తున్న ట్రెయినీ ఎస్సై లక్ష్మణ్ వారిని చూసి వెంటనే ఆస్పత్రికి తరలించారు.

రేషన్.. ఆలస్యం


గతనెలలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు (ఫైల్)

- పది రోజులైనా దుకాణాలకు చేరని బియ్యం
- సన్న బియ్యం కోసం పేదల ఎదురుచూపు
- రేషన్ దుకాణాల చుట్టూ ప్రదక్షిణలు

గంభీరావుపేట: మే నెల ప్రారంభమై పది రోజులు గడిచినా రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రాలేదు. దీంతో బియ్యం కోసం పేదలు నిత్యం రేషన్ దుకాణాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. లారీల కొరత కారణంగా బియ్యం రవాణాకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అధికారులు అంటున్నారు. సకాలంలో బియ్యం అందక పేదలు పస్తులుండాల్సిన పరిస్థితులు దాపురించాయి. మరో రెండు, మూడు రోజుల్లో బియ్యం దుకాణాలకు వస్తాయంటున్న పేద ప్రజల్లో మాత్రం నమ్మకం కుదరడం లేదు. మండలంలో 29 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ఆయా దుకాణాల పరిధిలో సుమారు 14,404 రేషన్ కార్డులు ఉన్నాయి. ఆయా కార్డుల ద్వారా 2వేల587 క్వింటాళ్ల బియ్యం సరఫరా అవుతున్నాయి. ప్రభుత్వం తాజాగా రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పులు, అదనంగా పేర్ల నమోదులు చేసింది. ఫలితంగా ఈ నెల బియ్యం కోటా పెరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రతీనెల 25న నుంచి నెలాఖరు వరకు ఎంఎల్‌ఎస్ పాయింట్ల గోదాముల నుంచి రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేస్తారు. ప్రతీనెల ఒకటో తేది నుంచి 15వ వరకు రేషన్ దుకాణాల ద్వారా కార్డుదారులకు బియ్యం పంపిణీ జరుగుతోంది. దీనిపైనే దాదాపు 60శాతం మంది ఆధారపడి జీవిస్తున్నారు. వారంతా ప్రతీనెల 1న బియ్యం కోసం దుకాణాలకు వస్తుంటారు. నెల ప్రారంభమై పది రోజులు గడిచినా బియ్యం రాకపోవడంతో దుకాణాల చుట్టూ పేద ప్రజలు ప్రదక్షిణలు చేస్తున్నారు.

వెంటనే పంపిణీ చేయాలి



రేషన్ బియ్యంపైనే ఆధారపడి ఎంతోమంది పేద ప్రజలు ఆధారపడుతున్నారు. సకాలంలో బియ్యం సరఫరా చేయకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బియ్యం కోసం రేషన్‌దుకాణాలకు రోజు వెళ్లి వస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే సన్నబియ్యం పంపిణీ చేయాలి. – దోసల చంద్రం, గంభీరావుపేట

బియ్యం రాగానే పంపిణీ



రేషన్ దుకాణాలకు ఇంకా బియ్యం రాని మాట వాస్తవమే. ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నం. రెండు, మూడు రోజుల్లో బియ్యం వస్తాయనుకుంటున్నం. బియ్యం రాగానే వెంటనే పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తాం. పేదలు ఎలాంటి ఇబ్బందులకు గురికావద్దు.
– మారుతిరెడ్డి, తహసీల్దార్, గంభీరావుపేట


ముస్తాబాద్ మండలంలోని నామాపూర్, రాంరెడ్డిపల్లె గ్రామాల మధ్య కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. మానేరు కెనాల్‌పై రాంరెడ్డిపల్లె శివారులో నిర్మించిన కల్వర్టు రక్షణ గోడలు పూర్తిగా కిందకు ఉన్నాయి. మూలమలుపు వద్ద ఉన్న ఈ కల్వర్టు వద్ద వాహనాలు అదుపు తప్పితే కెనాల్‌లో పడే ప్రమాదం ఉంది. ఎలాంటి ప్రమాదం జరగకముందే కల్వర్టు ఎత్తును పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
నిఖిల్, ఆర్‌అండ్‌బీ ఏఈ, ముస్తాబాద్, సెల్‌నెంబర్:8106263804

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

బోయినపల్లి: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండలంలోని గుండన్నపల్లిలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. స్తంభంపల్లిలో ఎండోమెంట్ ఆధ్వర్యంలో నిర్మించే సుగ్రీవ ఆలయం పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో రూ.3.10 కోట్ల అంచనాలతో సీసీరోడ్లు నిర్మించినట్లు పేర్కొన్నారు. మోడల్‌స్కూల్, కోరెం కొండ పోచమ్మ ఆలయానికి సీసీ రహదారులతో రోడ్డు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఏఎంసీ చేర్మెన్ ఎల్లేశ్‌యాదవ్, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, భీంరెడ్డి మహేశ్‌రెడ్డి, సెస్‌డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, అక్కెనపెల్లి ఉపేందర్, కొప్పుల నగేశ్, కొడగాని వెంకటేశ్, సంబ లక్ష్మిరాజం, ఏనుగుల కనుకయ్య, నాగుల వంశీ, సుధీన్,ఉయ్యాల శ్రీనివాస్, నల్ల మోహన్, రమేశ్, గోపాల్, మహేశ్ తదితరులు ఉన్నారు.


సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సత్యం

రూ.50 వేల చెక్కు పంపిణీ

మండలంలోని రామన్నపేటకు చెందిన అంధ వ్యక్తి కన్నం ప్రభాకర్ జీవనోపాధి కోసం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంజూరైన రూ. 50 వేల చెక్కును ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పంపిణీ చేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



ఇల్లంతకుంట: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండలంలోని రామాజీపేటలో శనివారం రాత్రి కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించారు. మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే డయల్ 100కు కాల్ చేయాలన్నారు.

విజయవంతం చేయాలి


ప్రచార పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

గంభీరావుపేట: కేంద్రం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ గంభీరావుపేట మండలశాఖ నాయకులు కోరారు. శనివారం మండలకేంద్రంలో సమ్మెకు సంబంధించిన ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అంజాగౌడ్, బరిగెల భిక్షపతి, రవి, ఎల్లయ్య, ఎల్లయ్య, రాఘవ లక్ష్మీ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమావేశమైన పూర్వ విద్యార్థులు

సిరిసిల్లకల్చరల్: జిల్లా కేంద్రంలో వివేకవర్ధిని ఉన్నత పాఠశాలలో 1999–2000 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం తంగళ్లపలిలో నిర్వహించారు. ఒకరికొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో వివేకవర్ధిని వ్యవస్థాపక కరస్పాండెంట్ గోగూరి నాగేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు గెంట్యాల భూమేశ్, ప్రకాశ్‌రావు, రవీందర్‌రెడ్డి, మాధవరెడ్డి, ధనంజయ, కమలాకర్, వివేకానంద, శ్రీపతి శ్రీనివాస్, రేఖ సమ్మేళన నిర్వాహకులు లక్కం కిషోర్,బుచ్చిరాజు,హరిత తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ సారూ.. ఆదుకోండి

- గల్ఫ్‌లో రోడ్డు ప్రమాదానికి గురైన మండెపల్లి వాసి
- స్వదేశానికి వచ్చేందుకు సాయం చేయాలని వేడుకోలు

తంగళ్లపల్లి: జీవనోపాధి కోసం గల్ఫ్‌కు వెళ్లిన యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై దిక్కుతోచని స్థితిలో ఉన్న ఘటన మండలంలోని మండెపల్లి గ్రామంలో ఇటీవల చోటు చేసుకుంది. మండెపల్లికి చెందిన మంద మహేశ్ ఇటీవల సౌదీ అరేబియాకు వెళ్లాడు. కాగా తోటి కార్మికులకు పనిచేసే ప్రాంతానికి బస్సులో వెళ్తుండగా రోడ్డు జరిగింది. అందులో 8 మంది మృతి చెందగా మహేశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. మహేశ్ బీఆర్‌ఎస్‌లో కీలక కార్యకర్తగా పనిచేయగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనను ఆదుకోవాలని వీడియోలో అభ్యర్థించాడు. వైద్యసాయం అందించి తనను ఇండియాకు రప్పించాలని గోడు వెళ్లబోసుకున్నాడు. విషయం తెలుసుకుని స్పందించిన కేటీఆర్ సిరిసిల్ల సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్‌తో ఫోన్‌లో మాట్లాడి మహేశ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు.


చికిత్స పొందుతున్న మహేశ్

సీపీఐ గ్రామ మహాసభ


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

తంగళ్లపల్లి: మండలంలోని చీర్లవంచలో శనివారం సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, మండల కార్యదర్శి సోమ నాగరాజు ఆధ్వర్యంలో గ్రామ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సీపీఐ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. మిడ్ మానేరులో ముంపునకు గురైన నిర్వాసితులకు ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం రూ.4 లక్షల 5వేలు ఇస్తానని మాట తప్పిందన్నారు. యువతి, యువకులకు ఇచ్చే రూ.2 లక్షలు పరిహారం కూడా ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు లేదన్నారు. అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా పిట్టల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా సింగరవేణి పరుశరాములును ఎన్నుకున్నారు. కార్మిక నాయకులు బాబన్న, రాజయ్య, పరుశరాములు, శంకర్, ఆనందర్, బాలరాజు, రాములు, గాలయ్య, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను హననం చేస్తున్నారని ఈ దమనకాండను తక్షణమే ఆపాలని జిల్లా సీపీఐ నాయకులు మంద సుదర్శన్ ఆరోపించారు. మండలంలోని రేపాక, ఆరేపల్లి, గ్రామాల్లో శనివారం జరిగిన సీపీఐ గ్రామ సభలలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు టీపి రెడ్డి తిరుపతిరెడ్డి, కార్యకర్తలు రాజు, లక్ష్మణ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

ఎల్లారెడ్డిపేట:మండలకేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వస్తివచనం, పుణ్యావచనం, హోమం, ఆలయ శుద్ధి, కలశస్థాపన పూజ కార్యక్రమాలను పండితులు ఉమాశంకర్ శర్మ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, పద్మశాలీ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు

ఇల్లంతకుంట: మండలంలోని తిప్పాపూర్‌కు చెందిన బొర్రస్వామి (45) గ్రామ వాట్సాప్ గ్రూపులో ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టగా శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. సోషల్ మీడియాలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే తీసుకుంటామని ఎస్సై తెలిపారు. స్వామి నుంచి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు

నివాళి

గంభీరావుపేట: ఎస్సీ కులాల వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడును స్థాపించి మహోద్యమాన్ని నిర్మించిన నాయకులు పీవీ రావు జయంతిని మండలకేంద్రంలో శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మాలల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. నాయకులు మల్యాల రాజవీర్, ఎగదండి స్వామి, ఎడబోయిన రాజు, పిట్ల రఘు, లక్కం బాబు, మధు, శంకర్, అనిల్‌కుమార్, మల్లయ్య, మనోజ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మొలకెత్తిన ధాన్యం

వీర్నపల్లి : మండలంలోని వన్‌పల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం మొలకెత్తింది. వరి కోతలు కోసి నెలదాటుతున్నా ఇప్పటివరకు ధాన్యం తూకం వేయడం లేదని రైతులు వాపోతున్నారు. లారీలు కొరతను సాకుగా చూపి ఐకేపీ నిర్వాహకులు కొనుగోళ్లలో జాప్యం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.



ఉచిత కంటి వైద్యశిబిరం



తంగళ్లపల్లి: మండలంలోని రామన్నపల్లెలో శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మందాటి తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సాగర్, భవాని ఆస్పత్రి సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి సేవ చేయాలి


మాట్లాడుతున్న మాజీ ఏడీ దాసరి నాగేశ్వర్

సిరిసిల్లకల్చరల్: నిరంతర శ్రమతో లక్ష్యాలను సాధించడంతోపాటు సమాజానికి సేవ చేసే స్థాయికి విద్యార్థులు ఎదగాలని పలువురు ఆకాంక్షించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పోపా (పద్మశాలీ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో నెల రోజులుగా సాగుతున్న పాలీసెట్ ఉచిత శిక్షణ శనివారం ముగిసింది. పోపా ఉపాధ్యక్షుడు మామిడాల భూపతి, ఎంఈవో దూస రఘుపతి, టెక్స్‌టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, విశ్రాంత ప్రిన్సిపాల్ గాజుల ప్రతాప్, సాంకేతిక విద్య విశ్రాంత అడిషనల్ డైరెక్టర్ దాసరి నాగేశ్వర్, సీనియర్ జర్నలిస్టు మచ్చ ఆనందం, మోర దామోదర్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు గెంట్యాల భూమేశ్ తదితరులు మాట్లాడారు.

గోశాలకు పశుగ్రాసం అందజేత

వేములవాడఅర్బన్: పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలకేంద్రానికి చెందిన జానకీరామ్ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిప్పాపూర్‌లోని గోశాలకు పశుగ్రాసం అందించారు. శనివారం 45 ట్రాక్టర్లలో వరిగడ్డిని తీసుకువచ్చి వారు అందజేశారు.

రేషన్ కార్డులు అందజేస్తాం

ఎల్లారెడ్డిపేట: ఈనెల చివరి వరకు అర్హులందరికీ రేషన్‌కార్డులు అందజేస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండలకేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత కొన్నేళ్లుగా రేషన్‌కార్డులు లేక ప్రజలు ఇబ్బందులకు గురయ్యారన్నారు. గత ప్రభుత్వం తూతూ మంత్రంగా రేషన్‌కార్డుల ప్రక్రియను చేపట్టి మధ్యలోనే వదిలేశారన్నారు. రేషన్‌కార్డుల్లో దొర్లిన తప్పులను సరిచేసేందుకు దరఖాస్తులు చేసుకున్న వారికి ముందుగా కార్డులను అందిస్తామన్నారు. అనంతరం కొత్తగా దరఖాస్తులు చేసుకున్న వారికి కార్డులు అందించి సన్నబియ్యం అందిస్తామన్నారు. ఆరునెలల అనంతరం స్మార్ట్ రేషన్‌కార్డులను ప్రతి ఒక్కరికీ అందుతాయన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు గౌస్, బండారి బాల్‌రెడ్డి, బాబు, రాములు, గోపాల్, బుచ్చాగౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

అమర జవాన్లకు నివాళి

సిరిసిల్ల/ఎల్లారెడ్డిపేట/కోనరావుపేట/తంగళ్లపల్లి: భారత్ –పాకిస్తాన్ యుద్ధంలో అమరులైన భారత సైనికులకు సిరిసిల్ల బతుకమ్మ ఘాట్, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం నివాళి అర్పించారు. సిరిసిల్ల స్పోర్ట్స్‌క్లబ్ చిన్నారులు బతుకమ్మ ఘాట్ నుంచి గాంధీచౌక్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. బతుకమ్మ ఘాట్ స్పోర్ట్స్ క్లబ్ కోచ్‌లు అశోక్, మహేందర్, సాయికుమార్, ఎల్లారెడ్డిపేటలో బీజేపీ నాయకులు నంది నరేశ్, సోముకుమార్ తదితరులు పాల్గొన్నారు. కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద జవాన్ మురళీనాయక్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. జోహార్ మురళీనాయక్ అంటూ నినా దాలు చేశారు. ఇక్కడ లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇన్‌చార్జి బానోత్ నరేశ్ నాయక్, నాయకులు ఎండీ అజీమ్ పాషా, భాశెట్టి నాగరాజు, నరహరి, దొంతరవేని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన వీర జవాన్‌లు మురళి నాయక్, సచిన యాదవ్‌లకు శనివారం రాత్రి తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లె గ్రామస్తులు ఘన నివాళి అర్పించారు. జాతీయ పతాకాలతో ర్యాలీ నిర్వహించి కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. మిరాల శ్రీనివాస్ యాదవ్, భాస్కర్ యాదవ్, ఏసిరెడ్డి రాంరెడ్డి, గుండు ప్రేమ్ కుమార్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


సిరిసిల్ల బతుకమ్మ ఘాట్ వద్ద కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న చిన్నారులు, కోచ్‌లు


ఎల్లారెడ్డిపేటలో నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

కొనుగోళ్లపై ట్యాబ్ ఎంట్రీ చేపడుతాం

ముస్తాబాద్: ఐకేపీ కేంద్రాల్లో ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోళ్లపై ట్యాబ్ ఎంట్రీ చేపట్టేలా చూస్తున్నామని ముస్తాబాద్ ఏపీఎం దేవరాజు తెలిపారు. రైతులు, మిల్లర్లు సహకరించాలని కోరారు. రైతులు విక్రయించిన ధాన్యాన్ని ట్యాబ్‌లో వెంటనే ఎంట్రీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ట్యాబ్ ఎంట్రీ తర్వాతే రైతుల ఖాతాల్లోకి డబ్బు జమ అవుతుందన్నారు.

కార్యాలయ బోర్డు ఏర్పాటు చేస్తాం

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఫ్లెక్సీ బోర్డు చిరిగిపోయిందని దీంతో ప్రజలు కార్యాలయాన్ని గుర్తించలేకపోతున్నారని తెలుపుతూ శనివారం 'సాక్షి'లో వాట్సాప్ కథనం ప్రచురితమైంది. స్పందించిన తహసీల్దార్ జయంత్‌కుమార్ ఇటీవల కురిసిన గాలివాన కారణంగా కార్యాలయ బోర్డు ఫ్లెక్సీ చిరిగిపోయిందని కొత్తది ఏర్పాటు చేస్తామని తెలిపారు.